



### గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు

# పటిష్ట చర్యలు చేపట్టండి

◆ అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,ఫిబ్రవరి 20,(నవభూమి)::**నెల్లూరు జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో గ్రూప్-2 పరీక్షల కోఆర్డినేషన్ అధికారి,కందుకూరు సబ్ కలెక్టర్ టి శ్రీపూజ,డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావుతో కలిసి పరీక్షల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23న జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాల్లో ఉదయం,మధ్యాహ్నం గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కోవూరు మండలం గంగవరంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల,నెల్లూరులోని వి.ఆర్. పిజి స్టడీస్, నెల్లూరు ధనలక్ష్మీపురంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాల,వెంకటాచలం సమీపంలోని క్యూబా ఇంజనీరింగ్ కళాశాల,నెల్లూరు అపోలో హాస్పిటల్ సమీపంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల, కలివెలపాలెం,ధనలక్ష్మీపురంలోని నారాయణ ఇంగ్లీషుమీడియం స్కూల్,నెల్లూరు రామలింగాపురంలోని జగన్స్ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ ఏడు పరీక్షా కేంద్రాలకు ఏడుగురు లయజనింగ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. మొత్తం 4102 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఒపి) ప్రకారం పరీక్షలను పక్కాగా నిర్వహించాలన్నారు. పరీక్షల సమన్వయ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయంతో పనిచేయాలన్నారు.తాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్ సౌకర్యం,సిసి కెమెరాల ఏర్పాటు మొదలైన మౌలిక వసతులు, భద్రతాల చర్యలు సక్రమంగా ఉండేలా పరీక్షా కేంద్రాలను వ్యక్తిగతంగా పరిశీలించాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోని ప్రతి గదిలో కూడా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జెరాక్స్,ఇంటర్నెట్ సెంటర్లు తెరుచుకోకుండా 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.సెల్‌ఫోన్లను పరీక్షా కేంద్రంలోని డిపాజిట్ కేంద్రంలో డిపాజిట్ చేయాలన్నారు. ప్రతిఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ముందస్తు చర్యలు చేపట్టి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం పరీక్షల కోఆర్డినేటింగ్ అధికారి టి.శ్రీపూజ పరీక్షలకు సంబంధించి సాంకేతికపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇన్విజిలెటర్లకు ముందుగా అన్ని సూచనలపై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో ఏపీపీఎస్‌సి అసిస్టెంట్ సెక్రటరీ కృష్ణవేణి, సెక్షన్ అధికారులు అంజన,ఆర్.వి.రమణ,పరీక్షల లయజనింగ్ అధికారులు శ్రీధర్‌రెడ్డి,సుబ్బారెడ్డి, శ్రీనివాసులు,వెంకటసుబ్బయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికి ఇంటి స్థలాలు ఇస్తాము

**కాశినాయన ఫిబ్రవరి 20 (నవభూమి)** అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలాలు ఇస్తామని పోరుమామిళ్ళ తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు . గురువారం సాయంత్రం పోరు మామామిళ్ళ , కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో పని చేస్తున్న ప్రస్తుతం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడి యా జర్నలిస్టులు తహశీల్దార్ ను కలిసి ఇంటి పట్టాలు మంజూరు చేయమని వినతిపత్రం అందజేశా రు .అందుకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో పనిస్తున్న జర్నలిస్టుల కు ఇంటి స్థలాలకు పట్టాలు మంజూరు చేస్తామన్నారు. దాదాపు 40 మంది జర్నలిస్టులు ఉన్నారని వారికి ప్రభుత్వ పరంగా,యాజమాన్యం ఎలాంటి సాయం లేదని కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గ సమ న్వయకర్త రితీష్ రెడ్డి మమ్ములను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు హామి ఇచ్చారని, వారి హామీ మరియు ప్రభుత్వ నిబంధనల మేరకు మాకు మీరు ఇంటి స్థలాలు మంజూ రు చేసి ఆదుకోవాలని జర్నలిస్టులు కోరారు .అందుకు ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని అందరికి న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.



### సకాలంలో పి4 మోడల్

# సర్వే చేపడతాం

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ కె.విజయానంద్‌కి

◆ వివరించిన జిల్లాకలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, ఫిబ్రవరి 20 నవభూమి** ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 మోడల్ సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, జిల్లా వారీగా పెర్ఫోమ్షన్ ట్రాకింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సమీక్ష నిర్వహించారు.అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పి4 మోడల్ సర్వే సకాలంలో ప్రతిష్టాత్మకంగా చేపడతామని వివరించారు. ఈనెల 20వ తేదీ నుంచి మొదటి దశలో జిల్లాలో పి4 మోడల్ సర్వే మొదలుపెట్టడం జరిగిందన్నారు. పి4 మోడల్ సర్వేపై బుధవారం గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు శిక్షణ అందించామన్నారు. ఈ సర్వేలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను భాగస్వామ్యం చేశామన్నారు. సకాలంలో ఈ సర్వే చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, సర్వేపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 23వ తేదీన ఆదివారం నిర్వహించే ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలకు జాయింట్ కలెక్టర్ ఓవరాల్ ఇంచార్జిగా ఉంటారన్నారు. పరీక్షల కోసం అవసరమైన స్టేషనరీని చెక్ లిస్ట్ ప్రకారం సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే 14 వెన్యూ కేంద్రాలలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ అన్ని వెన్యూ కేంద్రాలను తనిఖీ చేయాలని, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షల కోసం త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు డిఆర్ఓ ఇంచార్జిగా ఉంటారన్నారు. పరీక్షల ప్రశ్నాపత్రం మూమెంట్ ను పోలీసులు తనిఖీలు చేయాలన్నారు. పరీక్షల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, సిసిటివి కెమెరాలు అన్ని కేంద్రాలలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిపిఓ నాగరాజు నాయుడు, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రెటరీ ఎస్.ఎన్. షరీఫ్, ఎస్ఓలు శంకర్ రావు, ఆరోగ్య రాణి, నాగభవాని, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, ఆర్కియాలజి ఎడి రజిత, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామవరం మినీ అంగన్వాడీ టీచర్ భారతిపై కుక్కలు దాడి



**దెందులూరు ఫిబ్రవరి 20** దెందులూరు మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు. పిచ్చి కుక్కలు ఎక్కువయ్యాయి. వాహనదారుల పైన పాదచారుల పైన దాడి చేస్తూనే ఉన్నాయి. గత పది రోజుల క్రితం ఒక విద్యార్థిపై దాడి చేసింది. దాన్ని మరువక ముందే దెందులూరు మండలం శ్రీరామవరం గ్రామంలోని దళితవాడలో ఉన్న మినీ అంగన్వాడి టీచర్ భారతిని వీధి కుక్కలు దాడి చేశాయి. ఉదయం 9 గంటల సమయంలో అంగన్వాడి చిన్నారులను కేంద్రాలకు తీసుకొస్తుండగా పిల్లలపైకి కుక్కలు దాడి చేస్తుండంతో కాపాడబోయిన మినీ అంగన్వాడి టీచర్ భారతి పై వీధి కుక్కలు విపరీతంగా దాడి చేశాయి. దీంతో భారతికి చేతిపై కాలుపై పలు చోట్ల గాయాలయ్యాయి. దీంతో స్థానికులు భారతీ ని ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వీధి కుక్కల నివారణకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అంగన్వాడి చిన్నారుల తల్లిదండ్రులు. గ్రామస్తులు ప్రజలు కోరుతున్నారు

## వీలైనంత త్వరగా చిత్తడి నేలలను గుర్తించాలి

### ఆక్రమణకు గురైన చిత్తడి నేలలను తొలగించేందుకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, ఫిబ్రవరి 20 : నవభూమి** జిల్లాలో వీలైనంత త్వరగా చిత్తడి నేలలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి చిత్తడి నేలల పరిరక్షణ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావుతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్రమణకు గురైన చిత్తడి నేలలను తొలగించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. చిత్తడి నేలలను గుర్తించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఫేస్-1లో పైలెట్ ప్రాతిపదికన మార్చి 10వ తేదీ నాటికి జిల్లాలో 15 గుర్తించదగిన చిత్తడి నేలల కోసం నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ , సమర్పణ చేయాలన్నారు. ఫేస్-2లో ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీతో పాటు 10/05/2025 నాటికి జిల్లాలో మరో 100 నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ మరియు సమర్పణ చేసేలా చూడాలని, 3వ దశలో ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీతో పాటు 10/07/2025 నాటికి మన జిల్లాలో మిగిలిన నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ మరియు సమర్పణ చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు మాట్లాడుతూ చిత్తడి నేలలను రక్షించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిత్తడి నేలల (పరిరక్షణ మరియు నిర్వహణ) నియమం, 2017 యొక్క నిబంధనలను తెలిపారు. జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపు, సరిహద్దులు, నోటిఫికేషన్ మరియు పరిరక్షణలో పాల్గొన్న ప్రక్రియను కూడా క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు, ఫిషరీష్ డిడి శ్రీనివాస నాయక్, తదితరులు పాల్గొన్నారు.



### 26వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు చల్ల చింతలపూడి శ్రీ మేధా

# దక్షిణామూర్తి ఉత్సవాలు

◆ వాల్ పోస్టర్లు విడుదల చేసిన టిడిపి నాయకులు









**దెందులూరు ఫిబ్రవరి 20 నవభూమి** శ్రీ మేధా దక్షిణామూర్తి ఉత్సవాల వాల్ పోస్టర్లు ప్రారంభించిన దెందులూరు మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్. నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరు నాని బాబు. మాజీ ఎంపీపీ కమ్మ సీతారామయ్య. టిడిపి సీనియర్ నేత కమ్మ శివరామకృష్ణ ఏలూరు జిల్లాలోనే చిన్న కాశీగా పేరుపొందిన అత్యంత పురాతనమైన శివాలయముగా దెందులూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన అత్యంత పురాతనమైన దక్షిణ చిన్న కాశీగా పేరుపొందిన దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని వెలసిన శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల మార్చి 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు ఏలూరులోని దత్త ఆశ్రమం సమీపంలో మిల్లు బాబు నివాసంలో వాల్ పోస్టులు విడుదల చేశారు. శ్రీరామవరం గ్రామంలో దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మరియు దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ మోతుకూరు నాని బాబు ఉత్సవ వాల్పోస్టర్ లను విడుదల చేశారు .చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాల వాల్పోస్టర్లను ఏలూరులోని శ్రీరామ్ నగర్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కమ్మ శివరామకృష్ణ దెందులూరు మాజీ ఎంపీపీ కమ్మ సీతారామయ్యలు ఉత్సవాల పోస్టర్లను కమిటీ సభ్యులు తో కలిసి ప్రారంభించారు. చింతలపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు వేమన రాము గౌడ్. మండల పార్టీ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ నాగనబోయిన సత్యనారాయణ. టిడిపి సీనియర్ నాయకులు మోదుగమూడి పెద్ద రాంబాబు. యర్రం శెట్టి నాగరాజు. పార్టీ నాయకులు తూంపాటి ఆంజనేయులు. కమిటీ సభ్యులతో కలిసి చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాల వాల్పోస్టర్లను గౌరవ శాసనసభ్యులు ప్రభాకర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవాల అభివృద్ధి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈనెల 26వ తేదీన తెల్లవారుజామున పంచామృతాలతో శివునికి అభిషేకం చేసి ఏకాదశి సందర్భంగా రుద్రాభిషేకాలు రుద్ర హెూమాలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభిస్తామని ఆరోజు ఆదివారం విజయ భారతి నాట్యమండలి వారిచే అల్లూరి సీతారామరాజు నాటక ప్రదర్శన ఉంటుందన్నారు .అనంతరం 27వ తేదీన స్వర్ణ సుధా ఆర్కెస్ట్రా భీమవరం వారిచే సినీ మ్యూజికల్ నైట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 28వ తేదీన సూర్య ఆర్గనైజర్ ఆధ్వర్యంలో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు . మార్చి 1 వ తేదీన తణుకు సూర్య బాయ్స్ వారిచే డాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నామని మార్చి 2వ తేదీన ఏలూరు వారిచే సుప్రీమ్ ఆర్కెస్ట్రా సినీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తూ అదే రోజు స్వామి వారి ఆలయ సమీపంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చల్ల చింతలపూడి శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలకు అందరి సహాయ సహకారాలు అవసరమని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేధా దక్షిణామూర్తి స్వామి వారి ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వాల్ పోస్టులు విడుదల కార్యక్రమంలో బాలిన నాగు. మోదుగుమూడి మేస్త్రి రాంబాబు. బొప్పన శివాసు. మోదుగమూడి శ్రీనివాసరావు. వేమన సత్యనారాయణ. వేమన శేఖర్. బిజెపి నాయకులు వేమన గణపతి. వేమన గణపతి (గుమస్తా) తో పాటు పలువురు చల్ల చింతలపూడి శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు ఉన్నారు

## నూతన వరుడిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు ఫిబ్రవరి 20 నవభూమి** అనంతసాగరం మండలం రేవూరు ఉప సర్పంచ్ పాలపాటి నాగార్జునరెడ్డి, నివేదిత దంపతుల కుమారుడు రాహుల్ రెడ్డి వివాహం జరగనుండడంతో నూతన వరుడిని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆశీర్వదించారు.గురువారం రేవూరులోని నాగార్జున రెడ్డి నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాలపాటి నాగార్జునరెడ్డి మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.అనంతరం నూతన వరుడిని ఆశీర్వదించి కుటుంబసభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఆయన వెంట మండల వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



## దెందులూరులో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రచారం







**దెందులూరు ఫిబ్రవరి 20** "ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో కూటమి అభ్యర్థిని గెలిపించండి – రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వానికి గ్రాడ్యుయేట్లు అంతా కలిసి మీ మద్దతు తెలపండి – వైసిపి పాలనలో గాడి తప్పిన, తిరోగమనం పాలయిన రాష్ట్ర అభివృద్ధికి పునర్వైభం తీసుకురావటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది – విజ్ఞత కలిగిన పట్టభద్రులంతా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పెరాబత్తుల రాజశేఖరం గారికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాను": దెందులూరు మండలంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యాలి గురువారం ఉదయం దెందులూరు నియోజకవరం దెందులూరు మండలంలోని పోలీస్ స్టేషన్, మండల అభివృద్ధి కార్యాలయం సహా పలు ప్రభుత్వ కార్యాలయాల లోని పట్టభద్రులకు పలు గ్రామాల్లోని పట్టభద్రులకు కర పత్రాలు అందించి, కూటమి నాయకులతో కలిసి విస్తృత స్థాయి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ .

### ఆగడాలలంకలో ఘనంగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**దెందులూరు ఫిబ్రవరి 20** కొల్లేరు లంక గ్రామమైన ఆగడాలంక గ్రామంలో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా కనుల పండుగగా ప్రారంభమైంది. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు అల్లువరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని మరియు శ్రీలంక శివకుమార్ శివస్వామి వేద పండితుల ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ చంద్రమనేన శ్రీ కొధిమి నామ సంవత్సర మేఘ బహుళ సప్తమి బుధవారం నుండి అష్టమి శుక్రవారం వరకు వేద పండితులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూమాలు నిర్వహించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రముఖులు ఆగడాల లంక గ్రామ సర్పంచ్ భలే రాంబాబు దంపతులు రెండు లక్షల రూపాయలు ఎగర ప్రతిష్ట మహోత్సవానికి అందజేశారు. నారాయణపురం గ్రామానికి చెందిన సోమశేఖర్ మనోజ్ కుమార్ ఫిష్ ట్రేడర్స్ చెందిన వారు 1,30,000 అందించారు. అలాగే సైదు మంగరాజు జయలక్ష్మి దంపతులు 55000 రూపాయలను. భలే రాఘవేంద్ర వారి కుమారుడు గౌరీ శంకర్ నాగమణి దంపతులు 50 వేల రూపాయలను .మోరు దుర్గారావు నరసమ్మ దంపతులు 50000 రూపాయలను. ఘంటసాల జవహర్లాల్ నెహ్రూ వెంకటేశ్వరమ్మ



దంపతులు 50 వేల రూపాయలను శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి విరాళం అందజేశారు. గ్రామస్తులు సహకారంతో శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కనులు పండుగ గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### గోదావరి కాల్వ కింద తాగునీరు,సాగునీరు ఇబ్బంది లేకుండా

# చర్యలు తీసుకుంటాం

- ఆఖరి చివరి రైతు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం
- పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 100 క్యూసిక్కులైన వెంటనే అందించేలా చర్యలు తీసుకోండి
- జిల్లా ఇరిగేషన్ ఎస్ ఈ నాగార్జున రావు ను కోరిన గోదావరి డిసి చైర్మన్ వెలమటి రాంబాబు

**దెందులూరు ఫిబ్రవరి 20** దెందులూరు మండల పరిధిలోని గోదావరి కాల్వ కింద రైతులకు సాగునీటికి కొంత ఇబ్బందులు ప్రారంభమైన నేపథ్యంలో త్రాగునీటికి.సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని గోదావరి కాలువ డీసీ చైర్మన్ (పోతునూరు. మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు)కొవ్వలి గ్రామ మాజీ సర్పంచ్ వెలమాటి రాంబాబు. గుండుగోలను నీటి సంఘం అధ్యక్షులు గంధం లక్ష్మణ్ రావులు జిల్లా ఇరిగేషన్ ఎస్ ఇ నాగార్జున రావు ను కోరారు. దెందులూరు మండల పరిధిలో వరి పంట పొలాలు పొట్ట దశలో ఉన్న నేపథ్యంలో సాగు నీరు ఎక్కువగా అవసరమవుతుందని దాని వలన రైతులకు సాగునీరు అందకపోతే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున సమస్య త్వరగా పరిష్కరించాలని గోదావరి కాలువ డి ఈ సుబ్రహ్మణ్యేశ్వర రావు ను ఏఈ సుబ్బును ఇరిగేషన్ నాగార్జున రావులను బీసీ చైర్మన్లు వెలమాటి రాంబాబు. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు కోరారు. ఈ సందర్భంగా ఎస్ ఈ నాగార్జున మాట్లాడుతూ గోదావరి కాలవలో 800 క్యూసుక్ ల సాగునీరు కాలవకు వస్తుందని కర్ర నాచు. కొన్నిచోట్ల గుర్రపు డెక్క అడ్డుపడటం వల్ల చివరి వరకు నీరు రావడంలేదని అయినప్పటికీ త్రాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా నీరు



అందిస్తామని అన్నారు. అయితే పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా మరో వంద క్యూసెక్కుల నీటిని అందిస్తే నీటి సమస్య ఉండదని రైతులు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు కోరారు. దీనిపై దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఇరిగేషన్ అధికారులు డిసి చైర్మన్ వెలమాటి రాంబాబు. సాగునీటి వినివిదారుల సంఘం అధ్యక్షులు అందరూ కలిసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోవాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఇరిగేషన్అధికారులను ఆదేశించారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ విజయానికి అందరూ కృషి చేయాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే ఆనందరావు పిలుపు

**ఉప్పలగుప్తం ( నవభూమి)** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేస్తూ స్థానిక పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించి కరపత్రాలను పంచిన గౌరవ అమలాపురంశాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు రాష్ట్ర మార్క్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు , నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు గ అమలాపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గోలకోటి చిన్న,టిడిపి గ్రామా కమిటీ ప్రెసిడెంట్ నిమ్మకాయల చెల్లయ్య నాయుడు , సర్పంచ్ ఇసుకుపట్ల జయమణి రఘుబాబు, పోలిశెట్టి ఉమా , పోలిశెట్టి శివాజీ , సుంకర చిన్నబ్బాయి ,సుంకర రాంబాబు గారు, దంగేటి రవీంద్రనాథ్ నిమ్మకాయల , పేరయ్య నాయుడు , ఆకుల జోగయ్య నాయుడు, బుసీ బుచ్చియ్యదొర ఆకుల సూర్య నారాయణమూర్తి,, బుంగ పండు , మాకే విశ్వనాథం గారు,కోళ్ల రాంబాబు , బడుగు అజునరావు గారు,కొల్లు పెద్దిరాజు , పోలిశెట్టి చిన్న,పోలిశెట్టి సురేష, గొల్లకోటి గంగాధర్ , రొక్కల సందీప్ , ఆకుల ప్రకాష్ , గొల్లకోటి రాంబాబు , కుంపట్ల వెంకన్నబాబు , కుంపట్ల నరసింహమూర్తి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## హాలో రైతన్న చలో నెల్లూరుకు పిలుపు

### ఏపీ రైతు సంఘం




**ఆత్మకూరు ఫిబ్రవరి 20 నవభూమి** రైతుల నుండి కొనుగోలు చేస్తున్న ధాన్యం కు గిట్టుబాటు ధర కల్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలు రైతు సమస్యలపై నాయకులు నెల్లూరు కలెక్టర్ ను కలిశారు. చలో నెల్లూరు కార్యక్రమానికి జిల్లా రైతు సంఘం నేతలు పిలుపు ఇవ్వడంతో ఈ నెల 22వ తేదీన ఆత్మకూరు ప్రాంత రైతాంగం భారీగా తరలిరావాలని కోరినారు .ఆత్మకూరు ప్రాంతం రైతు సంఘం నేతలు లక్ష్మీపతి, లక్కు ప్రసాద్ వారి రైతు సంఘాల సభ్యులతో కలిసి పట్టణంలో నినాదాలు చేస్తూ రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ర్యాలీ నిర్వహించారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఒక్క ధాన్యం కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదని తెలిపారు.. వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులతో కలిసి రైతు సంఘం నేతలు జిల్లా కలెక్టర్ ను కలిసి రైతు సమస్యలపై మాట్లాడేందుకు ఈనెల 22వ తేదీన రైతులందరూ నెల్లూరులోని ఏబీఏం చర్చి కాంపౌండ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ర్యాలీలో పాల్గొనాలని కోరారు..

## వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు నిధులు కేటాయించాలి:సిఐటియు

**ఎర్రగొండపాలెం నవభూమి** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు 2000 కోట్లు నిధులు కేటాయించి వచ్చే సీజన్ నాటికి నీరు విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ డిమాండ్ చేశారు గురువారం రోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం , సిఐటియు సంఘాల పిలుపుమేరకు పుల్లలచెరువు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కి వినతి పత్రం ఇచ్చారు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలు డీకేఎం రఫీ మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన పశ్చిమ ప్రకాశ ప్రాంత ప్రజల చిరకాల వాంచ అయినా వెలుగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేయడంలో నాటి నుండి నేటి వరకు టిడిపి, వైసిపి, ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు ఫలితంగా ఈ ప్రాంతం నిత్యం కరువు, దుర్భిక్షంతో కొనారెళుతున్న ప్రాంతం లో చేపట్టిన వె లుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 29 సంవత్సరాలు గడిచిన నేటికి పూర్తి కాలేదు అన్నారు. ప్రాజెక్టును ఓట్ల కోసం దండుకోవటానికి అవకాశం గా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొజ్జ వెంకటేశ్వర్లు, సిపిఎంకార్యకర్తలు,రైతులు,ప్రజలు పాల్గొన్నారు





### అంగన్వాడి టీచర్లకు శిక్షణ పూర్తయిన

# జ్ఞాన జ్యోతి కార్యక్రమం

- శిక్షణ ట్రైనర్లు పాండురంగారావు. జైపాల్. అంగన్వాడి సూపర్వైజర్లు చిట్టెమ్మ శ్రీదేవి. పద్మభూషణం
- అంగన్వాడి టీచర్లకు బోధన పద్ధతులపై ముగిసిన శిక్షణ

**దెందులూరు ఫిబ్రవరి 20** శిక్షణ పొందిన అంగనవాడి టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో కి వచ్చే చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు చిన్నారి పిల్లలను ఆకర్షించే విధంగా బోధన చేస్తూ హాజరు శాతాన్ని అంగన్వాడి కేంద్రాల్లో పెంచే విధంగా అంగన్వాడి టీచర్లు తప్పకుండా కృషి చేయాలని దెందులూరు సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ. శ్రీదేవి పద్మభూషణం అన్నారు. గురువారం గత మూడు రోజులుగా దెందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జ్ఞాన జ్యోతి కార్యక్రమం పెదపాడు ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి ఏ సి డి పి ఓ సునీల్ రాజశేఖర్ ల పరివేక్షణలో శిక్షణ తరగతులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు పాండురంగారావు జయపాల్ లు దెందులూరు శ్రీ గారపాటి అమరావతి దేవి ఉన్నత పాఠశాలలోని శిక్షణా తరగతుల కార్యక్రమాల్లో పాల్గొని పలు సూచనలు చేశారు. తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దెందులూరు అంగనవాడి సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ. సోమవరపుపాడు సెక్టార్ సూపర్వైజర్ పద్మభూషణం. కొవ్వలి సెక్టార్ సూపర్వైజర్ శ్రీదేవిలు శిక్షణ కార్యక్రమంలో సిఆర్పిలు పీఆర్పీల ద్వారా అంగన్వాడీ టీచర్లకు కేంద్రాలను ఏ విధంగా నిర్వహించాలి అంగన్వాడీ కొచ్చే చిన్నారులు పిల్లలను ఏ విధంగా ఆకర్షించే విధంగా బోధన చేయాలనే దానిపై శిక్షణ






తరగతులు నిర్వహించి సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకులు రంగమ్మ. కే రావమ్మ. బిందు పాటు పలువు టీచర్లు పాల్గొన్నారు. అనంతరం ట్రైనింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులతో కలిసి సెక్టార్ సూపర్వైజర్లు చిట్టెమ్మ శ్రీదేవి పద్మభూషణం అంగనవాడి టీచర్లు గ్రూప్ ఫోటో దిగారు

### ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్యా సంస్థలను ఆధునిక కాలానికి

# అనుగుణంగా మెరుగుపరచాలి

### అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం, ఫిబ్రవరి 20 : నవభూమి** ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్యా సంస్థలను ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగుపరచాలని, పారిశ్రామిక సంస్థలకు అవసరాలు తీరడంతోపాటు దేశ అభివృద్ధి చెంది యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ బాలురు ,బాలికల సాంకేతిక విద్యాసంస్థలను ఎంపీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐలో ఇండస్ట్రీ నిపుణులను తయారు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలానికి తగ్గట్టుగా సాంకేతిక విద్యను మరింత అభివృద్ధి చేసుకుంటే విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఐటిఐ ఉపాధ్యాయులకు ( సీనియర్ జూనియర్ ఇన్స్ట్రక్టర్లకు) మరియు విద్యార్థులకు తగు సూచనలు తెలియజేశారు. అలాగే తన వంతు ఈ ప్రభుత్వ సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సంస్థకు కాంపౌండ్ వాల్ నిధులు ఇప్పించాలని ఎంపీని ఉపాధ్యాయులు కోరినారు. తరువాత డిజిటల్ కంప్యూటర్ తరగతులు, వివిధ విభాగాలను సందర్శించారు. ఏ 1టెక్నాలజీని, టెక్స్టైల్స్ ఇండస్ట్రీని, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి ఆధునాతన కోర్సులు ప్రవేశ పెట్టడానికి ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కి తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద మరింత విద్యార్థులకు, నిరుద్యోగులకు శిక్షణను ఇచ్చి నైపుణ్యాల ద్వారా నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చాలన్నారు. అనంతరం ఖాళీగా ఉన్న భవనాలను మరమ్మతులు చేయించుకుని బిసి బాయ్స్ వసతి ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వం హాస్టల్ ఖర్చులు తగ్గి ప్రభుత్వానికి భారం తగ్గుతుందని అధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇటువంటి పనులను తెలియజేస్తే తక్కువ ఖర్చులో ప్రభుత్వానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, ప్రభుత్వ బాలికల మరియు బాలుర ఐటిఐ సంస్థల ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయులు నందకుమార్, గాయత్రీ దేవి, మురళీధర్, రంజిత్ కుమార్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.



## సబ్సిడీ రుణాల దరఖాస్తులను పరిశీలించిన బ్యాంక్ అధికారులు

### పరిశీలించిన ఎంపీడీవో ప్రసన్న కుమారి



**ఆత్మకూరు ఫిబ్రవరి 20 నవభూమి** మండలంలోని బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ధ్రువపత్రాలను బ్యాంకు మేనేజర్లు , మండల పరిషత్ సిబ్బంది సంయుక్తంగా శుక్రవారం నాడు పరిశీలించారు.మండలానికి సంబంధించిన 150 దరఖాస్తులకు గాను కెనరా బ్యాంక్ ఏ.ఎస్.పేట 93 మంది, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాశిలి 9 మంది, యూనియన్ బ్యాంక్ ఆత్మకూరు 17 మంది దరఖాస్తుదారులు చేసుకున్న వారు హాజరైనారు.ఎంపీడీవో ప్రసన్న కుమారి పర్యవేక్షణ లో బ్యాంకు అధికారులు లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ ఏ.ఎస్.పేట మేనేజర్ వెంకటేశ్వరరావు , ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వాశిలి మేనేజర్ నాగేంద్ర, యూనియన్ బ్యాంక్ ఆత్మకూరు మేనేజర్ కిరణ్ ఎంపీడీవో ప్రసన్నకుమారి పంచాయతీ కార్యదర్శులు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## కాశి విశ్వ నాథ్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఆముడా చైర్మన్ స్వామి నాయుడు



**అమలాపురం(నవభూమి)**కోనసీమలోఎందరినో వ్యాయామఉపాధ్యాయులుగా క్రీడాకారులుగా తీర్చిదిద్దిన రంకిరెడ్డి కాశీ గురువారం గుండెపోటుతో మరణించారు .వారి కుమారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ ను అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడిగా తయారుచేసారు. కోనసీమలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో పెద్దన్న పాత్ర పోషించేవారు . గురువారం కాశి విశ్వనాథ్ మృతదేహానికి నివాళులర్పించిన అంబేద్కర్ కోనసీమ జిల్లా అముడా చైర్మన్ . అల్లాడ స్వామి నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, ఛాంబర్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, రవి, పచ్చిగోళ్ళ రాజా తదితరులు పాల్గొన్నారు

## సలాది వారి పెళ్లి సందడిలో ఎమ్మెల్యే ఆనందరావు ఎంపీ హరీష్

**ఉప్పలగుప్తం(నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం చీకట్లపాలెం జన సైనికుడు సలాది కన్నా వివాహ వేడుకల్లో గురువారం అమలాపురం శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు అమలాపురం పార్లమెంట్ సభ్యుడు గంటి హరీష్ పాల్గొని వరుడు కన్నాని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వేజర్ పిచ్చెట్టి బాబు, చిక్కం ఉమేష్, రవణం మధు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి చిక్కం భీముడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం వెంకటకృష్ణ, మధుర నరసింహమూర్తి, నాగులపల్లి పాపయ్య రాజు, సలాది శ్రీనివాసరావు, చిక్కం నాని, కోడి శివ, సలాది శివ, మధుర రాజేష్, తదితరులు పాల్గొన్నారు



### ఆర్డీటీ,సహకారంతో పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలుకు

# రూ.1.40 లక్షలు విలువ చేసే 40 టేబుల్స్ అందజేత

◆ ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్‌ను అభినందించిన ఎస్పీ పి.జగదీష్





**అనంతపురం, ఫిబ్రవరి 20 :** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహిస్తున్న పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలుకు ఆర్డీటీ భవిష్య ఇరిగేషన్స్ వారు సహకరించారు. రూ. 1.40 లక్షలు విలువ చేసే 40 టేబుల్స్ అందజేశారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆర్డీటీ మహిళా సాధికారత విభాగం డైరెక్టర్ విశాల ఫెర్రర్ గురువారం పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలును సందర్శించారు. పిల్లలతో కాసేపు ముచ్చటించారు. స్కూలులో ఉన్న సౌకర్యాలు, తరగతుల నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. పోలీసు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్డీటీ వారు ఇదివరకే స్పానిష్ టీచర్ కేటాయించడం ముదావహమని... రూ. 1.40 లక్షల విలువ చేసే 40 టేబుల్స్ అందజేసిన ఆర్డీటీ సంస్థను, భవిష్య ఇరిగేషన్స్ యజమాని చల్లా శ్రీనివాసులును జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు క్రాంతికుమార్, ధరణీకిశోర్, విశ్వనాథచౌదరి, ఆర్ ఐ మధు, ఆర్డీటీ హౌసింగ్ విభాగం డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

# ఔషధ మొక్కల పెంపకంపై రైతులు దృష్టి సారించాలి

### కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి

**ఎమ్మిగనూర్ ఫిబ్రవరి 20(నవభూమి):**బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ఔషధ మొక్కల పెంపకం పై రైతులకు అవగాహన సదస్సు ఎమ్మిగనూరు మండల పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏపీ ఔషధ మొక్కల బోర్డు సీఈఓ డాక్టర్ మంజుల డి హొస్ మని ఆదేశాల మేరకు రైతులకు ఔషధ మొక్కల పెంపకం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి, హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ జ్ఞానేష్, అటవీ శాఖ అధికారి రామచంద్రుడు, ఆయుష్ మెడికల్ అధికారిని స్వర్ణలత లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి మాట్లాడుతూ అశ్వగంధ పంటలను సాగు చేసే రైతులకు ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు వారు నర్సరీల ద్వారా ఉచితంగా మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. పండిన పంటను నిల్వ ఉంచుకునేందుకు గోడౌన్ల మరియు డ్రైయింగ్ యార్డులు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అశ్వగంధ పంటకు మార్కెటింగ్ సదుపాయాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు ఔషధ మొక్కల విలువలను తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వై మౌలిక, అశ్వగంధ జాతీయ రైతు అవార్డు గ్రహీత కొండయ్య,



మెడిసినల్ ప్లాంట్ బోర్డు సభ్యులు ఎం విజయకుమార్, జి కృష్ణ శ్రీ, ఏం ప్రణీత, హార్టీకల్చర్ అధికారి నాగరాజు, అన్నదాత రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు శ్రీరాములు, దాదాపు 90 మంది రైతులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం

◆ ఇద్దరు చిన్నారులపై దాడి ◆ పలుమార్లు అధికారులకు తెలియపరిచిన స్పందచడం లేదని ఆరోపణ

**కాశినాయన ఫిబ్రవరి 20 ( నవభూమి)** పిచ్చి కుక్క దాడిలో 2 చిన్నారులకు గాయాలైన ఘటన కలసపాడు మండలం ఎగువ రామాపురం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఓ పిచ్చి కుక్క విధులు వెంట తిరుగుతు నడచుకుంటూ వెళ్తున్న చిన్న పిల్లల పై వెంట పడి దాడి చేసింది . ఈ దాడిలో రామాపురం లో నివాసం ఉంటున్న మహా బూబ్ భాష కుమార్తె , మనహా అజ్రీనా ఒక సంవత్సరం 5 నెలల పాపకు , అలాగే వనిపెంట గ్రామానికి చెందిన ఆయన్ 3 సంవత్సరాల అబ్బాయి తన అవ్వగారి గ్రామమైన ఎగువ రామాపురం కి గురువారం రావడం జరిగింది. వచ్చిన రోజే ఈ సంఘటన జరగడం త్రీవ ఆందోళన చెందుతున్నారు. వీరికి కలస పాడు ఆరోగ్య కేంద్రంకు తీసుకొని వెళ్ళగా సకాలములో వైద్యులు స్పందించడం జరిగింది. స్థానికులు కర్రలతో పిచ్చి కుక్కను కొట్టి హతమార్చారు. ఈ కుక్క మరో రెండు కుక్కలను కరిచిందని స్థానికులు తెలిపారు. ఆ రెండు కుక్కలతో కూడా ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ మధ్య కాలంలో ఎగువ రామాపురం గ్రామానికి చెందిన 30 సంవత్సరాల యువకునికి కుక్క కరిస్తే సుమారు 10కుట్ల వరకు పడినవి అంటే అర్థం చేసుకోవచ్చు . పలుమార్లు స్థానికులు సంబంధిత అధికారులకు తెలియచేసిన అధికారులు స్పందించడం లేదునని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించలని కుక్క కాటు భాదితులు , గ్రామస్తులు, కోరుతున్నారు.



# భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



**ఇందుకూరుపేట,ఫిబ్రవరి 20,(నవభూమి)::** భూముల రీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాలెంలో అధికారులతో కలిసి భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మ్యాప్ లో భూవిస్తీర్ణం,ఇప్పటివరకు చేపట్టిన రీసర్వే, ఇంకా ఎంత మేర సర్వే చేపట్టాల్సి ఉంది,రైతులకు నోటీసులు అందిస్తున్నారా,అడంగల్ లో ఉన్న విస్తీర్ణం మేరకు సర్వే చేస్తున్నారా వంటి మొదలైన విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ముందుగా ఫామ్ 19 నోటీసులు అందించి రోవర్ సహాయంతో ఖచ్చితమైన భూమి హద్దులు నిర్ధారించాలన్నారు. నోటీసులు అందుకునేందుకు అందుబాటులో లేని రైతులకు వాట్సాప్ ద్వారా పంపాలని సూచించారు.ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా రీ సర్వే ను పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ ప్రసాద్,సర్వేయర్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి నియోజకవర్గంలో193 చెరువులతో పాటు 2 రిజర్వాయర్ల పనులు త్వరగా ప్రారంభించండీ

**అనంతపురం ఫిబ్రవరి 20 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గంలో హంద్రీ నీవా కాలువల ద్వారా కృష్ణా జలాలతో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లను నింపి భూగర్భ జలాలు పెంపొందించాలని అందుకు అవసరమైన ఇరిగేషన్ పనులను త్వరగా చేపట్టాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. విజయవాడలోని సచివాలయంలోని ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఛాంబర్ లో గురువారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజవర్గ 193 చెరువులు ,2 రిజర్వాయర్లు కు హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు నీళ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలో కొత్త చెరువు,బుక్కపట్నం, నల్ల మాడ ,ఓడి చెరువు, ఆమడగూరు మండలాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయని ,ఈ ప్రాంతంలో కొత్త చెక్ డ్యాం నిర్మాణ పనులు చేపట్టాలని మంత్రిని కోరారు. హంద్రీ నీవా ద్వారా చెరువులను ప్రభుత్వం నింపుతోందని ,ఆ చెరువుల్లో ఉన్న కంప చెట్లను తొలగించాలని , చెరువు కరకట్టలను పటిష్టం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకుపోయారు. పుట్టపర్తి నియోజకవర్గం పై తమకు ప్రత్యేక అభిమానం ఉందన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పలు మార్లు ఈ విషయంపై తమ దృష్టికి తీసుకువచ్చారనీ గుర్తు చేశారు. తప్పకుండా 193 చెరువులతోపాటు రిజర్వాయర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. నూతన చెక్ డాం లు ,చెరువు కరకట్టలు మరమత్తులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రజలందరికీ

# పారదర్శకంగా అందించాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు







**నెల్లూరు,ఫిబ్రవరి 20,(నవభూమి)::**రాష్ట్ర ప్రభుత్వ సేవలను ప్రజలందరూ సంతృప్తి చెందేలా పారదర్శకంగా అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు. గురువారం ఉదయం సచివాలయం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్సుకు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి ఫలాలు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ ద్వారా సుమారు 158 రకాల సర్టిఫికెట్లను వాట్సప్ ద్వారా సులభతరంగా అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలో మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలైన సామాజిక పింఛన్లు,అన్నా క్యాంటీన్లు,ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్య సేవలు, పారిశుధ్య కార్యక్రమాల అమలు,రేషన్ పంపిణీ, దీపం గ్యాస్ పంపిణీ మొదలైన కార్యక్రమాల అమలుపై ఐవిఆర్,క్యూఆర్ కోడ్,వాట్సప్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు చెప్పారు.ఈ సేవల పట్ల ప్రజలందరూ కూడా సంతృప్తిచెందేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.అన్ని సేవలను ప్రజలకు సకాలంగా నాణ్యంగా అందించేందుకు కృషిచేయాలని, ఎప్పటికప్పుడు ఫీడ్బ్యాక్ రిపోర్టును పరిశీలించి తదనుగుణంగా సత్వర చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలందరూ కూడా తమ అభిప్రాయాలను ఐవిఆర్,క్యూఆర్ కోడ్,వాట్సాప్ ద్వారా తెలియజేయాలని పిలుపునిచ్చారు. అలాగే నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి 'పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్- (పి-4) ఒక కీలకమైన సాధనమని పేర్కొన్నారు.పి%-%4 భాగస్వామ్యంతోనే రాష్ట్రం వేగవంతమైన అభివృద్ధిని సాధించగలదని అన్నారు.పి -4 ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ, ఇది వనరుల సద్వినియోగానికి, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందని,ప్రజల భాగస్వామ్యం, జవాబుదారీతనం పెంచుతుందని తెలిపారు. పేదరిక నిర్మూలన,విద్య,వైద్యం,ఇతర సామాజిక సేవలలో మెరుగుదల,మౌలిక సదుపాయాల అభివృద్ధి,పారిశ్రామిక,వ్యవసాయాభివృద్ధి వంటి లక్ష్యాలను పి-4 ద్వారా సాధించవచ్చన్నారు.తొలుత రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న టెన్త్, ఇంటర్,ఏపిపిఎస్సి పరీక్షల ఏర్పాట్లు, భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లు, ఎస్పీలకు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సిఎస్ పలు సూచనలు చేశారు.ఇది పరీక్షల సమయమని,అన్ని పరీక్షలను పక్కాగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.ఎపిపిఎస్సి చైర్మన్ అనూరాధ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షలకు తీసుకోవాల్సిన అన్ని ముందస్తు చర్యలను కలెక్టర్లు, ఎస్పీలకు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్వో ఉదయభాస్కర్రావు,డిపివో శ్రీధర్రెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు,జిల్లా ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి,సిపివో నరసింహారావు,ఎపిపిఎస్సి అధికారులు,పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమాడ గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని

# తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అనంతపురం ఫిబ్రవరి 20 నవభూమి** నల్లమాడ కేంద్రంలోని గిరిజన బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తనిఖీ చేశారు. పుట్టపర్తి నుంచి అమడ గూడు లో గృహప్రవేశానికి వెళ్తున్న సందర్భంగా నల్లమాడ గిరిజన బాలుర సంక్షేమ వసతగృహాన్ని గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ వసతి గృహంలో మెనూ అడిగి తెలుసుకున్నారు .విద్యార్థులకు వసతి గృహంలో అందిస్తున్న ఆహారాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు వడ్డించారు. అంతకుముందు విద్యార్థులకు మనిషి జీర్ణాశయం ప్రక్రియపై విధానం పై వాక్యాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి బోధించారు. ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ కు డైనింగ్ హాల్ లేదని మంజూరు చేయాలని హాస్టల్ ప్రధాన ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు తప్పకుండా వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అక్కడే శిక్షణ తరగతులకు హాజరైన ఆంగన్ వాడీ వర్కర్స్ తో సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. నల్లమాడ మండలంలో కొన్ని చోట్ల అంగన్వాడి భవనాలు లేవని కొన్ని దారులకు ప్రహరీ గోడ లేదని అంగన్వాడి టీచర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నల్లమాడ టిడిపి కన్వీనర్ మైలే శంకర్ డాక్టర్ బుట్టి నాగభూషణం అరవింద్ ,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోసిగిలో అనుమానస్పదంగా వ్యక్తి మృతి





**కోసిగి.ఫిబ్రవరి20 (నవభూమి )** మండల కేంద్రమైన కోసిగిలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న రైల్వే పరిధిలోని 523/28 మైలు రాయి వద్ద సుమారు 65 సంవత్సరాలు వయస్సు కలిగి ఉన్న ఒక వృద్ధుడు డౌన్ ట్రాక్ కు కొంతదూరంలో ని ముళ్ళపొదలలో అనుమా నాస్పదంగా మృతి చెంది పడివున్నాడు ఒంటి పై ఎటువంటి గాయాలు లేక పోవడంతో రైలు కు పడివుండడని కోసిగి గ్రామస్తులు అంటున్నారు. మలవిసర్జన కు వెళ్లి మృతి చెందాడా? లేక మృతికి ఇతరకారణాలు ఏమైనా ఉన్నాయనేది పోలీసుల దర్యాప్తు లో తెలియవలసి ఉంది.అయితే గ్రామస్తుల సమాచారం మేరకు స్థానిక పోలీసులు మృతదేహాన్ని చూసి నప్పటికి తమ పరిధి కాక పోవడంతో వారు రైల్వే పోలీసుల కు సమాచారం ఇచ్చి వెనుదిరిగారు..మృతుడు ఎలా చనిపోయాడనేది రైల్వే పోలీసుల దర్యాప్తు లో తెలవలసి ఉంది.గత నాలుగు రోజుల క్రితం జరిగిన జాతర కు ఇతర ప్రాంతం నుండి వచ్చి చనిపోయాడా లేక స్థానికుడేనా అనేది తెలియ వలసి ఉంది మృతుని ఒంటి పై ఒక తెల్ల అంగీ పంచె ఉంది.పక్కనే కాషాయం రంగు టావాలు పడివుంది.జాతర ముగిసి నాలుగు రోజులు కావడంతో ఎవరో అనుమాన స్పదంగా చనిపోయాడన్న విషయం గ్రామంలో తెలియడంతో గ్రామ ప్రజలు మృతదేహాన్ని చూడడానికి తండోపతండాలుగా తరలివచ్చారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేసిన : ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 20 (నవభూమి):** విద్యార్థులకు కంటిచూపు లోపం ఉన్న విద్యార్థులకు ఉచితంగా రాష్ట్ర వ్యాప్తంగా కంటి అద్దాలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీకి శ్రీకారం చుట్టడం హర్షణీయమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మిగనూరు పట్టణ కేంద్రంలో సోగునూరు రోడ్డు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి చూపు లోపం ఉన్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 9882 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేయగా 382 మంది విద్యార్థులకు గుర్తించి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కంటిచూపు పై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, జిల్లా అధికారి సంధ్యారెడ్డి, ఎంఈఓ మధుసూదన్ రావు, గోవిందరాజులు, టీడీపి నాయకులు పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# పడిపోయిన టమాటా పంట ధరలు

- నష్టాల్లో అన్న దాతలు
- ధరలు లేకపోవడంతో పొలాల్లోనే వదిలేస్తున్నారు
- కౌలు రైతుల పరిస్థితి దయనీయం
- 30 కేజీల బాక్స్ టమాటా కేవలం 200 మాత్రమే
- 1 , కేజి టమాటా పండ్లు కేవలం రూ , 10





**కాశినాయన ఫిబ్రవరి 20 (నవభూమి)** టమాటా పండ్ల కు ఎప్పుడు ధరలు పెరుగుతాయో పతనం అవుతాయో హుహించని పరిస్థితి దీంతో టమాటా రైతులకు మళ్ళీ కష్టాలు మొదలయ్యాయి . నెల క్రితం రూ , 25 నుంచి రూ , 30 కి పలికిన ధర ఈ వారం లో సోమవారం వరకు రూ , 15 ఉన్న , ఈ మధ్య కాలంలో మూడురోజుల నుంచి కేజి రూ , 10 కి పడిపోయాయి. 30 కేజీల బాక్స్ ప్రస్తుతం 200 కి పడిపోవడంతో రైతన్నలు నష్టాల్లో కురకపోతున్నారు. కనీసం పెట్టుబడి కూడా దక్కక నష్టాన్ని చవిచూస్తున్నారు. బద్వేల్ వ్యవసాయ శాఖ పరిధిలో 1000 ఎకరాల వరకు సాగుచేస్తున్నట్లు సమాచారము . అందులో కాశి నాయన , కలస పాడు, పొరుమామిళ్ల పరిదిలల్లో అత్యధికంగా టమాటా పండు సాగు చేస్తున్నట్లు సమాచారము. కాశి నాయన మండలంలో 50ఎకరాలు , కలస పాడు మండలంలో 60 ఎకరాలు, పోరుమామిళ్ల లో 80 ఎకరాలు సాగు చేస్తున్న రైతులు, పంట వివిధ దశలలో ఉన్నది , ప్రస్తుతం కోత దశలో ఉన్న పంటకు ధరలు లేక శు వులు , జీవలకు , మేతగా పంటలను వదిలేస్తున్నారు.పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు :ఎకరం టమాటా పంట నేల పద్ధతి పై సాగుచేస్తే రూ , 50వేల నుంచి , రూ , 60 వేల వరకు పెట్టుబడి అవుతుంది , కట్టే కట్టి సాగుచేసేందుకు రూ , 1, లక్ష నుంచి , రూ , 1.30 లక్షల వరకు పెట్టుబడి అవుతుంది . తెగుళ్ల బారి నుంచి కాపాడేందుకు మందుల పిచ్చికారికి , మరో రూ , 30 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. పంట దిగుబడి వచ్చేసరికే ధర పూర్తిగా పతనం కావడంతో ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు. అత్యధికంగా కాశి నాయన , పోరుమామిళ్ళ కలస పాడు ప్రాంతంలో పండించే టమాటా పంటను విజయవాడ , , గుంటూరు , నెల్లూరు ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. ఈ సారి ధరలు పడిపోవంతో కొనేవారు లేక కొన్ని చోట్ల రోడ్డు పక్కనే పారబోస్తున్నారు. ఒక కూలీ వ్యవసాయ పనుల కోసం వస్తే రోజుకు మధ్యానం భోజనంతో కలిపి దినసరి కూలీ రూ , 500 వరకు ఇవ్వాల్సిందే. ప్రస్తుతం అరటి , పొగాకు , జామ పంటల్లో పని చేయుటకు మంచి గిరాకీ ఉండటంతో టమాటా, మిర్చి , చిక్కుడు ,అనప కాయలు, వివిధ కూరగాయలు, సాగులో ఉన్న రైతులకు కూలీ కి పని చేయుటకు రావడం లేదని మండలంలోని పలువురు రైతులు తెలిపారు .: నెల రోజులలో ధర పతనం :అక్టోబర్ , నంవబర్ , డిసెంబర్ నెలలో టమాటా పంట 30 కేజీల బాక్స్ ధర రూ , 1200 , రూ , 1000 వరకు ఉండేది . ధర పూర్తిగా పడిపోకుండా , ధర రైతులకు ఆశాజనకంగా ఉండేది. క్రమేనా డిసెంబర్ నెలలో చివరిలో ధరలు క్రమంగా తగ్గు ముఖం పట్టాయి. జనవరిలో ఒక బాక్స్ టమాటా పండ్ల ధర రూ , 600 నుంచి , రూ , 800 వరకు ఉన్నాయి. ప్రస్తుతం టమాటా పండ్లు కేజి రూ, 10 , ఒక బాక్స్ ధర రూ , 200 పలుకుతుంది. రైతుల నుంచి వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. ధరలు పూర్తిగా పతనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టోతున్నారు.: రైతులకు ఇబ్బందులు :ధరలు పూర్తిగా పతనమైనపుడు ఇతర ప్రాంతాలకు తరలించాలంటే కనీసం కూలీ , బాడుగకు కు కూడా ఖర్చులు రాక రైతులు రోడ్డున పోసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. పోరుమామిళ్ళ సర్కిల్ పరిధిలో పండించిన వేల టన్నులు టమాటా బయటకు తరలించేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోరుమామిళ్ళ పట్టణంలో మార్కెట్ అందుబాటులో ఉంటె బాగుంటుందని రైతులు కోరుతున్నారు. గతంలో వై ఎస్ ఆర్ పార్టీ హయంలో నిర్మించిన మార్కెట్ ను రైతులకు అందుబాటులోకి తీసుకొని వస్తె బాగుంటుందని చుట్టూ పక్కల మండలలోని రైతులు అభిప్రాయ పడుతున్నారు. పొరుమామిళ్ల పట్టణంలోని నరసింగుపల్లి దగ్గర ఉన్న మార్కెట్ కు నిధులు వదిలి రైతులకు అందుబాటులోకి తేవడంతో పోరుమామిళ్ళ చుట్టూ పక్కల ప్రాంతంలోని మండలలోనీ కాశి నాయన , బీ , కోడూరు, కలస పాడు , పొరుమమిళ్ళ మండలాల్లోని రైతులకు ప్రయాణ ఖర్చులు , సమయం అన్ని కలిసివస్తాయి అన్నారు.: కౌలు రైతుల పరిస్థితి దయనీయం :కాశి నాయన మండలంలో ఆకుల నారాయణ పల్లి గ్రామ సమీపంలో 5 ఎకరాలలో టమాటా , మిర్చి , తదితర పంటలను , కలస పాడు మండలం ఎగువ రామాపురం గ్రామానికి చెందిన రైతులు సాగుచేస్తున్నారు. తమ పంట కోత వచ్చే సమయానికి ముందు రోజే ఒక బాక్స్ టమాటా ధర రూ,1000 ఉన్నది. నేను పంటను మార్కెట్ కు తీసుకొని వెళ్ళే రోజే పంట ధర పూర్తిగా పతనం అయింది. ఒక బాక్స్ ధర రూ, 250 కి పడి పోయింది. రైతులకు పండించిన పచ్చి సరకులకు కూడా గిట్టు బాటు ధర కల్పించాలని రైతులు , కౌలు రైతులు కోరుతున్నారు.రైతు పేరు : బాల చంద్ర శేఖర్ రెడ్డి ఎగువ రామాపురం గ్రామము కలస పాడు మండలము: నేను 12 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగుచేస్తునను మాది అన్నమయ్య జిల్లా కలకడ మండలం ముదియంవారి పల్లి గ్రామము మేము గత 5 సంవత్సరాలుగా కడప జిల్లా కలస పాడు మండలం పిడుగుపల్లి గ్రామము లో గిద్దలూరు వెళ్ళే ప్రధాన రహదారిలో రోడ్డు ఆనుకొని సుమారు 12 ఎకరాలు ఒక ఎకరాకు కౌలు రూ , 10 వేలుకు తీసుకొని సాగుచేస్తున్నము. 12 ఎకరాలలో ప్రస్తుతం టమాటా పంట 2 ఎకరాలు , మిర్చి 2 ఎకరాలు, సొద్ద 5 ఎకరాలు , వర్రి 2 ఎకరాలు, ప్రస్తుతం వర్రి సాగు అయ్యిపోయింది. ఒక ఎకరలోపు నర్సరీ ఉన్నది. కోత కోసేదానికి కూలీలు రావకపోవతో తమ ఇంట్లు ఉన్న వాళ్ళనే పని చేసుకుంటున్నాము. కూలీలకు ప్రస్తుతం రోజుకు మధ్యానం భోజనం పెట్టి రూ , 5 వందలు , ఇవ్వంది రావడం లేదు అందుకు నని మేమే ఇంట్లో వాళ్ళము కోత కోసుకొని పొలం దగ్గరే రోడ్డుకు పెట్టుకొని టమాటాలు అమ్ముతున్నము అని తెలిపారు. టమాటా పంట కోత వచ్చి సుమారు నేల రోజులు అవుతుంది. టమాటా బాక్స్ కేవలం రూ , 200 నుంచి. రూ , 250 వరకు పలుకుతుంది. నేను 2 ఎకరాల్లో టమాటా పంట ను కట్టెలు కట్టి సాగు చేస్తున్నాను. నాకు ఇప్పటి వరకు పెట్టుబడి రూ , 4 లక్షులు అవుతుంది. ప్రభుత్వంమే తమను ఆదుకోవాలి కౌలు రైతు కే, రామాంజనేయులు

# ప్రమాదవశాత్తు గడ్డివాములు దగ్ధం

**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 20 (నవభూమి ):** ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఏడు గడ్డివాములు దగమైన ఘటన గురువారం మిటసామపురం గ్రామంలో చోటుచేసుకుంది.ఎమ్మిగనూరు నియోజవర్గ పరిధిలో నందవరం మండలం మిట్ట సోమపురం గ్రామంలో తెలుగు రామలింగడు,అరెకంటి నాగరాజు, ఆరెకంటి పురుషోత్తమ,తెలుగు వీరేష్ కు చెందిన ఏడు గడ్డివాములు దగ్ధమయ్యాయి.సుమారుగా మూడు లక్షల రూపాయలుపైగా ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.అనుకోకుండా గడ్డి వాముల దగ్గర మంటలు రావడంతో గ్రామ ప్రజల సహకారంతో మంటలు అదుపు చేయటానికి ప్రయత్నించమని తెలిపారు.మంటలు అదుపు కాకపోవడంతో ఆరుగడ్డవాములు పూర్తిగా ధ్వంసమైనాయి.విషయాన్ని అందించడంతో స్పందించిన ఫైర్ ఇంజన్ అధికారులు త్వరగా రావడంతో మంటలు అదుపు చేశారు.ప్రమాదం జరిగిన ప్రదేశంలో 15 గడ్డివాములు ఉన్నాయి.ఫైర్ ఇంజన్ సిబ్బంది స్పందించి మంటలు అదుపు చేయడం వలన మిగిలిన గడ్డివాములకు ప్రమాదం తప్పింది.



# రైతుల సంక్షేమమే టిడిపి లక్ష్యం

- పడుగుపాడులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవన ప్రారంభోత్సవం
- అన్నదాతలను ఆదుకుంటాం:ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి







**కోవూరు,ఫిబ్రవరి 20,(నవభూమి)::**కోవూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు కళ్లాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనంతో పాటు పాటూరు,చెర్లోపాళెం, వేగూరు,పోతిరెడ్డి పాళెం గ్రామాలలోని "మల్టిపర్పస్" గౌడోన్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పడుగుపాడులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం కల్పించిన కనీస గిట్టుబాటు ధర కల్పించడంలో సహాయపడే సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవలసిందిగా రైతులను కోరారు.తక్కువ వడ్డీకి రుణాలు,నాణ్యత గల విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ పరికరాలు అందించడంతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో సహకార సంఘాల పాత్ర కీలకమన్నారు.జిల్లాలోనే ప్రప్రథమంగా పడుగుపాడు సహకార సంఘం ఆధ్వర్యంలో "అగ్రి అవుట్ లెట్" ప్రారంభించడం చాలా సంతోషకర విషయమన్నారు."అగ్రి అవుట్ లెట్" ద్వారా రైతులకు సంబంధించిన వ్యవసాయ పరికరాలు రాయితీ ధరలపై అందివ్వడంతో పాటు బియ్యం విక్రయాలు చేయడం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అన్నదాతల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ.. గత 2024-25 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగానికి 43 వేల 402 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారన్నారు. రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు చేయడంతో పాటు సబ్సిడి పై విత్తనాలు,ఎరువుల సరఫరాకు సంబంధించి దాదాపు 300 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు."పొలం పిలుస్తోంది" అన్న కార్యక్రమాన్ని రూపొందించి,వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయంలో మెళకువలు నేర్పే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి రైతాంగం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గుర్రప్ప, పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి,టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, అత్తిపల్లి శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా పేరాబత్తులకు పట్టం కట్టాలి


ఎమ్మెల్యే సత్యానందరావు

**రావులపాలెం, నవభూమి:** యువతకు భరోసాగా తెలుగుదేశం,జనసేన,భాజపా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీ గణేష్ కుమార్,వాసిరెడ్డి రాంబాబు,ఆకుల రామకృష్ణ,అయినవిల్లి సత్తిబాబు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా నియమించిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రకటించడమే దాదాపు విజయం ఖాయమైందని పేర్కొన్నారు.ప్రజా సేవలో నిత్యం బిజీగా ఉండే పేరాబత్తుల రాజశేఖర్ కు అన్ని వర్గాలు మద్దతు తెలుపుతున్నాయని తెలిపారు.కొత్తపేట నియోజకవర్గంలో 17 పోలింగ్ స్టేషన్ లు,11వేల 159 మంది పట్టభద్రుల ఓట్లు వున్నాయని అన్నారు.కోనసీమలో 95 పోలింగ్ కేంద్రాలు,కోనసీమ జిల్లాలో మొత్తం 64 వేల మంది ఓటర్లు ఉన్నారని అలాగే ఉభయ గోదావరి జిల్లాలో 456 పోలింగ్ కేంద్రాలు,3 లక్షల 14 వేల 984 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే 6 లక్షల కోట్ల పెట్టుబడులతో కంపెనీలు తీసుకొస్తున్నాయని చెప్పారు.దాంతో 4 లక్షల 10 వేల మందికి ఉద్యోగావకాశాలు వస్తున్నాయని గుర్తు చేశారు.యువత భవిష్యత్తును తీర్చిదిద్దేది కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు.నాడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో యువతకు ఇచ్చిన హామీలు అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందని త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు.సూపర్ సిక్స్ పథకాలు కూడా అమలు చేస్తామన్నారు.నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల సిద్ధంగా ఉన్నామని వచ్చే విద్యా సంవత్సరానికి నూతన ఉద్యోగులు విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.పూర్తి మద్దతుతో రాజశేఖర్ ను గెలిపిస్తాం: జనసేన ఇంచార్జి శ్రీనివాస్ తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు పూర్తి మద్దతుతో గెలిపిస్తానని జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు.నియోజకవర్గంలో భారీ మెజారిటీ వచ్చేలా జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేస్తామని ఆయన తెలిపారు.రాజశేఖర్ గెలుపు తథ్యం : కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ విజయం తథ్యమని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్,నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీకులు పీవీ గణేష్ కుమార్ అన్నారు.కొత్తపేటలో మంచి నాయకత్వం ఉందని నియోజకవర్గంలో ఉన్న ఓట్లన్నీ దాదాపు కూటమి అభ్యర్థి రాజశేఖర్ కే దక్కించుకుంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణంపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు చేతిరాతపై శిక్షణ



**కాశినాయన ఫిబ్రవరి 20 (నవభూమి)** పోరుమామిళ్ల మండలం ప్రాథమికోన్నత పాఠశాల నందు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో ప్రతి విద్యార్థికి అందమైన చేతిరాత అవసరం కనుక విద్యార్థిని ,విద్యార్థులకు చక్కని చేతిరాత కొరకు ఆలిండియా హ్యాండ్ రైటింగ్ ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ యం .మల్లేశ్వర్ రెడ్డి విద్యార్థులకు చక్కని చేతిరాతపై మూడు రోజులు శిక్షణ ఇచ్చి చేతిరాతపై మెలుకువలను తెలియజేశారు . శిక్షణ అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలలో బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సునీత మరియు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. రామచంద్రారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులుచేతులమీదుగా విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగిది . అంతే కాకుండా ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు చేతిరాత నిపుణుడు మల్లేశ్వర రెడ్డి ని శాలువాతో సత్కరించారు.

## వేమిరెడ్డి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన డిప్యూటి మేయర్ సయ్యద్ తహసీన్



**నెల్లూరు,ఫిబ్రవరి 20,(నవభూమి)::**నెల్లూరు డిప్యూటి మేయర్ గా ఎన్నిక అయిన సయ్యద్ తహసీన్ మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.వేమిరెడ్డి దంపతులకు పుష్పగుచ్ఛం ఇచ్చి ఆశీస్సులందుకున్నారు.డిప్యూటి మేయర్ రూప్ కుమార్ యాదవ్,డిప్యూటి మేయర్ సయ్యద్ తహసీన్ భర్త ఎస్ ఆర్ ఇంతియాజ్ వేమిరెడ్డి దంపతులను కలిసిన వారిలో ఉన్నారు.

## చెత్త సేకరణ వాహన డ్రైవర్లు క్రమశిక్షణ పాటించండి



**నెల్లూరు,ఫిబ్రవరి 20, (నవభూమి)::** నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు క్రమశిక్షణ పాటించి, నిర్దేశించిన సమయానికి తమకు కేటాయించిన డివిజన్లలో విధులకు హాజరుకావాలని కమిషనర్ సూర్య తేజ ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ గురువారం స్థానిక టి.బి.ఆసుపత్రి వెహికల్ షెడ్డును తనిఖీ చేశారు.డ్రైవర్లంతా నిర్దేశించిన సమయానికి వాహన షెడ్డుకు చేరుకుని హాజరువేయాలని సూచించారు.సమయానికి హాజరైన వారందరూ కలిసి బృందంగా ఫోటో తీసి క్రమం తప్పకుండా ప్రతిరోజు తనకు పంపించాలని కమిషనర్ ఆదేశించారు.ఉదయం 6గంటల నుంచి తమకు కేటాయించిన డివిజన్లలో చెత్త సేకరణ విధులకు డ్రైవర్లంతా హాజరు కావాలన్నారు.వాహనాలకు డీజిల్ నింపుకోవడంలో జాప్యం లేకుండా ముందురోజునే నింపుకోవాలని కమిషనర్ డ్రైవర్లకు సూచించారు.విధులలో అలసత్వం వహించకుండా నిబద్దతతో పని చేయాలని కమిషనర్ వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో వెహికల్ ఇంచార్జ్ రఘురాం,శానిటేషన్ సూపర్వైజర్ నరసింహారావు,వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజల్లో మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు ఫిబ్రవరి 20 నవభూమి** అనంతసాగరం మండలం బొమ్మవరం అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ ఆలయం, శ్రీ ఆభయాంజనేయస్వామి ఆలయాల్లో ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా ఆలయాల్లో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి మాజీ ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వాదం అందచేశారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు,నాయకులు ఉన్నారు.

# మాజీ ఎంపి నందిగం సురేష్‌ని కలసిన రామయ్య



**బాపట్ల – నవభూమి :** వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య ఆయన గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను నమ్మించి చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ సోషల్ మీడియా మిత్రులను మాజీ ఎంపీలు, ఎమ్మెల్యే ల మీద అక్రమ కేసులు పెట్టి రాజకీయాలు చేస్తున్నారని చల్లా రామయ్య సురేష్ దృష్టికి తీసుకుని వెళ్లారు. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి మాజీ ఎంపీ నందిగం సురేష్ ని ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీ పథకాలను అమలు చేయకుండా తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎంపిని కలసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె అంజనీ ప్రసాద్ రెడ్డి, అక్కల కృష్ణారెడ్డి, అంగలకుదురు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంరక్షణకు అధిక ప్రాధాన్యత



**బాపట్ల – నవభూమి:** మహిళా సంరక్షణ మీద ఎక్కువ దృష్టి సారించి డ్రోన్ల వాడకం మరింతగా పెంచాలని రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా ముందడుగు వేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ మాట్లాడుతూ రానున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లు చూసి తద్వారా కక్షిదారులకు న్యాయం చేయాలని, రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్‌లనే ధరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, కొత్త చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించాలని, డ్రోన్లను విరివిగా వాడుతూ పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ ప్రాంతాల్లో వాటి సేవలు ఉపయోగించుకోవాలని, పెండిరగ్లో ఉన్న కేసులను త్వరితగతన పూర్తి చేయాలనీ, మహిళలు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాల్లోనూ మరియు గర్ల్స్ హాస్టల్ ప్రాంతాల్లోనూ ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించి దాన్ని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని, పెండిరగ్ లో ఉన్న ఎన్‌డిపీఎస్ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, ఎక్కువకాలం పెండిరగ్ ఉన్న కేసులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు డేటాను అప్లోడ్ చేస్తూ ఉండాలని పోలీస్ స్టేషన్లో అమర్చిన సీసీ కెమెరాలు కచ్చితంగా పనిచేసే విధంగా ప్రతిరోజు చూసుకోవాలని రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ సిబ్బందిలో హెూంగార్డు నుండి అధికారి స్థాయి వరకు ఎవరైనా ఆసక్తి కనపరిస్తే అధునాతన ఆవిష్కరణలకు సంబంధించి పోలీస్ శాఖలో వాటి ఉపయోగాల గురించి వారికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధి, గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యం

## యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్




**బాపట్ల – నవభూమి :** గిరిజనుల అభివృద్ధి, గుర్తింపు చంద్రబాబుతోనే సాధ్యమని యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు తిరువీధుల శంకర ప్రసాద్ తెలిపారు. గురువారం బాపట్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనులను గుర్తించిన టీడీపీ పార్టీ మాత్రమే అని తెలిపారు. గిరిజనులకు టీ.టీ.సీ, బి.ఈ.డి, లేకుండా ఎస్టి లకు ముందు టీచర్ పోస్ట్సు ఇచ్చి తరువాత ట్రైనింగ్ ఇచ్చిన పార్టీ టీడీపీ, అని ఆర్. టీ. సి. లేడీ కండక్టర్ పోస్టులు ఇచ్చారన్నారు. స్టువర్టుపురం గ్రామం నుంచి గిరిజన మహిళ సాతుపాటి ప్రసన్నశ్రీ ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయానికి వీసీగా అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో వీసీగా నియమితురాల్కైన తొలి ఎరుకల సామాజికవర్గ మహిళ ఆమే కావడం విశేషం అన్నారు. స్టూవర్టుపురానికి చెందిన ఆమె తండ్రి ప్రసాదరావు రైల్వేలో వైద్యాధికారి తల్లి వసుంధరాదేవి సర్దార్ పటేల్ మహా విద్యాలయలో పీహెచ్‌డీ చేసిన ఆమె తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం మొదలుపెట్టారన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా రెండు దశాబ్దాలకు పైగా పని చేశారు. ఈ కార్యక్రమంలో అడివి పంచాయితి కృపానగర్ టీడిపి సీనియర్ నాయకులు గోగు శివ దళిత గిరిజన ప్రజాసంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ జిల్లా బ్రాంచ్ ప్రారంభోత్సవం

**బాపట్ల – నవభూమి :** పట్టణంలోని విజయలక్ష్మి పురంలోని ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ జిల్లా బ్రాంచ్ కార్యాలయాన్ని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గరికపాటి ప్రభాకర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించిందని, జిల్లాలో ఉన్న హెూటల్స్,రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరణా దుకాణాలు,మాంసం విక్రియ దుకాణాలు, స్వీట్ షాపులు వారు శిక్షణ తీసుకొని సర్టిఫికేషన్ పొందాలని కోరారు. బిజినెస్ డెవలప్మెంట్ కస్టమర్లకు క్వాలిటీ, హెల్త్ ఫుడ్ ఇవ్వగలిగే కెపాసిటీని పెంపొందించటమే ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లా అధికారి దేవరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఫుడ్ మేకర్ శిక్షణ తీసుకోవాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ శిక్షణ పొందడం వలన ఆహార సంబంధిత వ్యాధుల నుంచి మనుషులను కాపాడుకుంటూ, కల్తీ ఆహారాన్ని గుర్తించటం, శుభ్రత పరిశుభ్రత నైపుణ్యాన్ని తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్, బాపట్ల బ్రాంచ్ మేనేజర్ నవీన్, కిరణా అసోసియేషన్ సెక్రెటరీ దిలీప్, ఫ్యాన్సీ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, రాధాకృష్ణ, నాగేశ్వరరావు, మువ్వ శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ సంక్షేమ స్కూల్స్‌లో నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయండి

## సీఎంను కోరిన యస్ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్టు బృందం



**బాపట్ల – నవభూమి:** రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ స్కూల్స్‌లో ఆదర్శ ఐఏఎస్ అధికారిగా అతి సామాన్యమైన జీవితం గడిపిన మహనీయుడు స్వర్గీయ యస్.ఆర్. శంకరన్ పేరుతో నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును యస్ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్టు బృందం ఇటీవల కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్స్ నందు 104 నాలెడ్జి సెంటర్స్ ఏర్పాటు చేసినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీమంత్రి శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ యస్. ఆర్. శంకరన్ మెమోరియల్ కమిటి (విజయవాడ), మెమోరియల్ ట్రస్ట్ (బాపట్ల), గిరిజన, దళిత, వెనుకబడిన, మైనారిటీ రాష్ట్ర స్థాయి ప్రజా సంఘాలు కలిపి ది. గత నెల 28వ తేదీన కృష్ణాజిల్లా మోపిదేవిలోని బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఆహ్లాదకరమైన, పరిశుభ్రకరమైన వాతావరణంలో స్వర్గీయ యస్. ఆర్. శంకరన్ పేరుతో ఏర్పాటు చేయబడిన నాలెడ్జి సెంటర్‌ను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు సిబ్బందితో కలిసి సంభాషించామని చాలా సంతృప్తికరంగా ఉందన్నారు. అక్కడ పరిస్థితులు ఏర్పాట్లు చూపి ఎంతో సంతోషించినట్లు తెలిపారు. శంకరన్‌జయంతులు, వర్ధంతులు ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాపితంగా జరపాలని సీఎం స్వయంగా విజ్ఞప్తి చేస్తే, సృజనాత్మక, క్రియాశీలకమంగా పెద్ద ఆలోచనతో, నూతన దృక్పథంతో రాష్ట్ర వ్యాపితంగా బీసీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూలనందు ఏర్పాటు చేయడం సీఎం ఆదర్శమైన దూరదృష్టికి అభినందనలు అన్నారు. యస్.ఆర్. శంకరన్ భారత రాజ్యాంగాన్ని అవపోసన పట్టి, సంక్షేమం అనే పదానికి అర్థం రాబట్టి, ఆచరింపజేసి, దానిలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమాన్ని సమంగా చూసి, రెసిడెన్షియల్ స్కూల్స్ విధానాన్ని ప్రభుత్వాల ముందుకు తెచ్చి అంగీకరింపచేసి, ఉపయోగకరంగా నడిపించిన కృషీవలుడు అని శంకరరన్‌ను కొనియాడారు. వారి ఆశయం నుండి సంక్షేమాన్ని విడగొట్టలేమని అదే శ్వాస, ధ్యాసతో పని చేసిన మనిషి అన్నారు. భావి భారత పౌరులకు భవిష్యత్ జీవితంలో క్రమశిక్షణకు, ఉన్నతస్థాయిలో ఎదగడానికి ఎస్సీ ఎస్టీ స్కూల్స్‌లో నాలెడ్జ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగం కలుగుతుందని వినతిపత్రం ద్వారా కోరినట్లు తెలిపారు.

# నారా లోకేష్‌ని ముప్పలనేని శ్రీనివాసరావు శేషు సుమంత్ మర్యాద పూర్వక భేటీ

**బాపట్ల – నవభూమి:** బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు యువ పారిశ్రామికవేత్త ముప్పలనేని శేష సుమంత్ రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాష్ట్ర రాజధాని అమరావతి లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది ఉద్యోగాల కల్పన విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలే ధ్యేయంగా వారు చేస్తున్న కృషిని అభినందించినట్లు ముప్పలనేని తెలియజేశారు. నారా లోకేష్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ పెద్దలు కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఒకటిగా చేసిన కృషిని గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యకు ఆధునికతను జోడిస్తూ కాలేజీని అభివృద్ధి చేయవలసిందిగా ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలి






**బాపట్ల - నవభూమి** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఎస్పీలను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మార్చి 18 తేదీ ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ఐవిఆర్ఎస్ ద్వారా మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లో అమలు జరుగుతున్న కార్యక్రమాలు దీపం గ్యాస్ పథకం మరియు ప్రభుత్వ హాస్పిటల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు సూచించారు. రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బాపట్ల జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి ఎర్రయ్య జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అపరాల పంటకు తెగుళ్ల తాకిడి

**ఏలూరు నవభూమి :** పూతదశలో ఉన్న మినుము, పెసర పంటలపై పల్లాకు, బూడిద తెగుళ్లు సోకడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మందులు పిచికారి చేసినా తెగులు వ్యాప్తి తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. తెగులు ప్రభావంతో మొక్క ఎండిపోతోంది. పూత రాలిపోతోంది. ఎన్నిసార్లు మందులు పిచికారి చేసినా ఉపయోగం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుగు మందులు పిచికారి మరింత భారంగా మారిం దని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏలూరు, దెందులూరు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో వరిసాగు చేసిన పొలాల్లో రైతులు పంట కోత అనంతరం మినుము, పెసర, అప రాల పంట వేశారు. ప్రస్తుతం పల్లాకు తెగులు సోకింది. కృష్ణా డెల్టా పరివాహక ప్రాంతాల్లో ఏలూరు రూరల్ మండలంలోని లింగారావు గూడెం, కాట్లంపూడి తదితర ప్రాంతాల్లో అపరాలు వేశారు.కృష్ణా డెల్టా పరీవాహక ప్రాంతమైన కైకలూరులో సుమారు 35 ఎకరాల్లో అపరాల సాగు జరుగుతుంది. దాదాపు 30 ఎకరాలకు పైగా తెగుళ్లు సోకాయి. రెండో పంటకు సాగు నీరు లేకపోవడంతో ఏలూరు, దెందులూరు,

### తాగునీటి చెరువులన్నీ

# యుద్ధప్రాతిపదికన నింపాలి

**బాపట్ల - నవభూమి :** తాగునీటి చెరువులన్నిటిని యుద్ధ ప్రాతిపదికన నింపాలని, సాగునీటికి వారాబంది విధానం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధశాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత 11 శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టడంతో బాపట్ల జిల్లాకు నీటి విడుదల మార్చి 15వ తేదీ నాటికి నిలిచిపోతుందని కలెక్టర్ చెప్పారు. మరో విడతగా ఏప్రిల్ మాసంలో నీరు వస్తుందన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా క్రిందనున్న 78 చెరువులు, ఎన్ ఎస్ పి పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్ చెరువులన్నిటిని నీటితో నింపాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటికి పూర్తిస్థాయిలో నీరు విడుదలయ్యే పరిస్థితి లేనందున ఈనెల 28వ తేదీ నుంచి వారాబంది విధానం అమలు చేయాలన్నారు. తక్షణమే రైతులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయాలన్నారు. ముఖ్యంగా అద్దంకి నియోజక వర్గంలోని రైతులందరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా కింద 132 టీఎంసీలు విడుదల లక్ష్యం కాగా ఇప్పటికే 158 టీఎంసీలు విడుదల అయ్యాయన్నారు. మరో 28 టీఎంసీల నీరు జిల్లా అవసరాలకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉండే జలవనులను రైతులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లాలో 332 లస్కర్ పోస్టులు ఉండగా, ప్రస్తుతం 59 మంది పనిచేస్తున్నారని, తాజాగా ఎన్నెస్పి కింద 40లస్కర్లను ఏర్పాటు చేశామన్నారు. కె డబ్ల్యు డి కింద మరి కొంతమందిని నియమించామన్నారు.సాగునీటి కాల్వల మరమ్మతుకు తాజాగా ఎస్ డి ఎం ఎఫ్ కింద 119 పనులకు రూ.10.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. మరో 12 పనుల కొరకు రూ.3.29 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. తక్షణమే పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతు పనులు వేసవి కాలం ముగిసేలోపు పూర్తయ్యేలా ప్రణాళికబద్ధంగా అధికారులు పనిచేయాలన్నారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తే అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. డికాయ్ ఆపరేషన్ చేపట్టాలన్నారు. 46,289 మెట్రిక్ టన్నుల యూరియా ఎరువులు జిల్లాకు వచ్చాయని, 12,531 మెట్రిక్ టన్నుల ఎరువులు రైతుల కొరకు అందుబాటులో ఉంచామన్నారు. బయట మార్కెట్లో వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. అప్పటికప్పుడు అన్ని మండల తహసిల్దార్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎరువుల కేటాయింపు, నిల్వలపై దస్త్రాలను పరిశీలన చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే కేసులు నమోదు చేయాలన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ లో 3,25,982 ఎకరాల పంట సాగుతుందని వివరించారు. 80,360 పంది రైతుల ఏపీఎఫ్ఆర్ నమోదు కాగా, మిగిలినవి తక్షణమే పూర్తి చేయాలన్నారు. మార్క్ ఫెడ్ కి కేటాయించిన ఎరువులు, పురుగుమందుల వివరాలు, నిల్వలపై నివేదిక ఇవ్వాలన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో 57,818 మంది రైతులు 71,204 ఎకరాలను సాగు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిని మరింత ప్రోత్సహించాలన్నారు. కాషాయాల తయారీ యూనిట్ లు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పనులలో అక్రమాలు జరిగితే సహించేది లేదని కలెక్టర్ చెప్పారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు చేయాలన్నారు. నిరుపేదలకు ఉపాధి చూపడమే ప్రధాన లక్ష్యం అన్నారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా 16వ స్థానం నుంచి నాల్గొవ స్థానానికి చేరుకోవడం పై అభినందించారు. సాగు కాల్వల

జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి



మరమ్మత్తు పనులకు ఉపాధి హామీ పనులు అనుసంధానం చేయాలన్నారు. పల్లె పండుగ పనులు జాప్యం చేయరాదన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. అమృత ధార పనులు వేగంగా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. 2.16 లక్షల గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. పెండిరగ్ లో ఉన్న 22,220 గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు 406 లక్ష్యం కాగా, 211 పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మురికి కాల్వల వ్యవస్థ నిర్మాణం కోసం రూ.1,226 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిమన్నారు. జిల్లాకు కొత్తగా 22 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మించడానికి ప్రతిపాదనలు పంపామన్నారు. సూర్యఘర్ కింద సౌర వైద్యుత్ యూనిట్ లు ఏర్పాటు చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లిప్తంగా పనిచేసే వారిని తొలగించాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నప్పటికీ అధికారులకు కనిపించడం లేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు-బాపట్ల ప్రధాన మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. గుత్తేదారులు సరిగా పని చేయకపోతే మార్చాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిక్కీలో సొమ్ము ఉంచారా.. క్షణాల్లో గల్లంతు

**భీమవరం నవభూమి :** వాహన డిక్కీలో ఉంచిన డబ్బు కొట్టేస్తున్న అంతర్ రాష్ట్ర దొంగను భీమవరం టూటౌన్ పోలీసులు చాకచక్యంగా బుధవారం అరెస్ట్ చేశారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ఆర్‌జి.జయసూర్య వివరాలు తెలిపారు. నెల్లూరు జిల్లా బోగోలు మండలం కత్తరాలతిప్ప కాలనీకి చెందిన పీటల మహేష్ జల్సాలకు అలవాటుపడి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. 2023 ఆగస్ట్‌లో భీమవరం మండలం చిన అమిరం గ్రామానికి చెందిన అడ్డాల శ్రీనివాసరావు సొమ్ము కాజేశా డు. శ్రీనివాసరావు స్నేహితునితో కలిసి భీమవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి లావాదేవీ అనంతరం కొంత డబ్బును ద్విచక్ర వాహనం డిక్కీలో పెట్టుకుని బయలుదేరాడు. అక్కడ కాపుకాసిన పీటల మహేష్, అతని స్నేహితుడు బెంజిమెన్ శ్రీనివాసరావు వాహనాన్ని వెంబడించారు. రాయలం రోడ్డులో కోళ్ల సీతా రాం ఇంటి వద్ద శ్రీనివాసరావు వాహనాన్ని పార్క్ చేసి లోపలికి వెళ్లాడు. దీనితో మహేష్, బెంజిమెన్ వాహన డిక్కీని బలవంతంగా తెరిచి సుమారు రూ. 10 లక్షల సొమ్మును దొంగిలించారు. పీటల మహేష్ తన వాటాగా వచ్చిన రూ. 5 లక్షలలో రూ. 1.50 లక్షలను జల్సాలకు ఖర్చు పెట్టి మిగిలిన రూ. 3.50 లక్షల నగదు కారు కొనడానికి దాచాడు. ఈ నేపథ్యంలో బుధవారం వైజాగ్ బయలుదేరి భీమవరంలో దిగాడు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద మరొక దొంగతనం చేసి ఖరీదైన కారు కొనుగోలు చేయడానికి వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. సీఐ కాళీచరణ్ చాకచక్యంగా మహేష్‌ను అరెస్ట్ చేసి రూ. 3.50 లక్షల నగదును రికవరీ చేశారు.

